

# అరుణకిరణం

కె. శ్రీదేవి

ఆ ఇంట్లో వాళ్ళు ముగ్గురు ప్రతి ఒక్కరికి, తక్కిన ఇద్దరూ ఆరోప్రాణం విస్తారమైన విజ్ఞాన జ్యోతి లాటి ఆ వృద్ధురాలికి ఆ కొడుకు కోడలు అంటే వల్లమాలిన అభిమానం గంగానది లాంటి గాంభీర్యం గల ఆ కొడుక్కి జన్మ నిచ్చిన తల్లన్నా బ్రతుకిచ్చిన భార్యన్నా అంతులేని ఆపేక్ష చక్కదనాల చుక్క చందమామ రెక్కలాటి ఆ కోడలికి జీవిత మిచ్చిన భర్తన్నా ఆత్మీయత నిచ్చిన అత్తన్నా అపరిమిత మైన అభిమానం

అందులో ఏ ఒక్కరూ కూడా తక్కిన ఇద్దరి మనసుకి నొప్పి కల్గితే భరించలేరు ఇలా రాగ బావ యుక్తమైన రస రమ్య గీతంలా సాగిపోతున్న వారి సంసారంలో ఒక్కటే లోపం

బుడి బుడి నడకలతో ముసి ముసి నవ్వులతో, అల్లరల్లరిగా మురిపించే పాప ఇంకా అవతరించ లేదా ఇంట్లో ఆ తరుణం కోసం ఎదురు చూసి ఎదురు చూసి ఇక ఎదురు చూడదల్చుకో లేదా ముగ్గురు

ఒక శుభముహూర్తాన ఒక మంచి అనుభవము మంచి హస్త వాసి వున్న డాక్టరమ్మ దగ్గరకు తీసుకెళ్ళారు ఆ ఇద్దరూ కోడల్ని

డాక్టరమ్మ అన్ని టెస్టులు యదావిదిగా జరిపించి రేపు రమ్మంది ఇంక ఒక టెస్టుంది ఆశల అంబారి ఎక్కి వచ్చిన ఆ కోడలికి ఆ టెస్టు కూడా జరిపించి చెప్ప లేక చెప్పలేక చెప్పింది డాక్టరమ్మ మర్నాడు

వెరీ సారీ! నీకింక పిల్లలు కలగరమ్మా అని తను విన్నది పొరపాటేమో అని ఆ పిల్ల మళ్ళీ అడిగింది, డాక్టరమ్మని కాని మళ్ళీ అదే జవాబు వినాల్సి వచ్చింది కళ్ళు భైర్లు గమ్మాయి ఆ నిజాన్ని జీర్ణించుకో లేక పోయింది అయినా తెప్పరిల్లింది డాక్టర్ కారణం చెపుతుంటే ఇహ విన బుద్ధికాలేదా కోమలికి

నాకు పిల్లలు లేరనే బాదేం లేదు కాని డాక్టర్! దయచేసి మా వారితోనూ వారి తల్లితోనూ నాకు చెప్పిన మాట చెప్పకండి వాళ్ళిద్దరూ చాలా సున్నిత హృదయులు వారి సంగతి మీకు తెలీదు వాళ్ళు ఈ చేదు నిజాన్ని విని భరించలేరు ఏమందులో వాడండి త్వరలో నే కాన్పు వస్తుంది అని చెప్పండి లేక పోతే వాళ్ళిద్దరూ లోలోపల కుమిలిపోతారు అంది చేతులు రెండూ జోడించి

ఏమిటీ పిల్ల మనస్తత్వం పిల్లలు పుట్టరనే బెంగకన్నా భర్త, అత్తగారూ ఎక్కడ నిరుత్సాహపడి నీరసించి పోతారో అని ఆదుర్దా పడిపోతోంది అనుకుని ఆలోచిస్తూ పక్క గదిలోకి వెళ్ళింది చేతులు కడుక్కునేందుకు డాక్టరమ్మ

అక్కడ అత్తగారు నిరీక్షిస్తోంది డాక్టర్ నోటంట వచ్చే మాటకోసం అప్పుడు డాక్టరమ్మ చెప్పింది మీ కోడలికి సంతానం కలుగదమ్మా ఎందుకంటే మాట పూర్తి కాకుండానే ఆతల్లి చటుక్కున డాక్టరుగారి రెండు చేతులూ పట్టుకుని

పిల్లల్లేక పోతే పీడా పోయింది గాని ఈ మాట మాత్రం నా కోడలుతో కొడుకుతో అనకండేం వాళ్ళు అసలే పసి వాళ్ళు ఒకరి కన్న ఒకరు

ఈ మాట విని వాళ్ళిద్దరు మంచం పట్టినా ఆశ్చర్యం లేదు నేనైతే మొండి దాన్ని ఎన్నైనా భరించ గల్ను నా పిల్లాడు వేలెడంతుండగా వాళ్ళ నాన్న కన్ను మూశారు అష్ట కష్టాలు పడి తల్లీ తండ్రీ నేనే అయి వాణ్ణి పెంచి పెద్ద చేశాను చదువు సంధ్య చెప్పించి ఓ ఇంటి వాణ్ణి చేశాను

నేనైతే చాలా మొండిదాన్ని ఒంటదాన్ని కష్టాల్లో

ఆరితేరిన పటాన్ని వాళ్ళింకా పసివాళ్ళు దేనికీ తట్టుకోలేరు దయచేసి ఈ నిప్పులాంటి నిజాన్ని వాళ్ళకి చెప్పకండి డాక్టర్ అని కన్నీళ్ళతో అర్థించిందా తల్లి డాక్టర్ కన్సల్టింగ్ రూంలో కొచ్చింది అక్కడ తను చెప్పే రిజల్టు కోసం నిరీక్షిస్తున్నాడా కొడుకు ఆ హాల్లో అతను తప్ప ఇంకెవరూ లేరు అప్పటికే అంతా వెళ్ళిపోయారు

డాక్టర్ చెప్పిన మాట విన్నాక అయోమయ సముద్రంలో అట్టడుగున పడిపోయి నట్టయింది అతనికి అక్కడ నిశ్శబ్దం రాజ్యం చేస్తోంది అది బయంకరమైన నిశ్శబ్దం మనిషిని పిచ్చివాణ్ణి చేసే నిశ్శబ్దం గుండెలను పిండి గుబులు పుట్టించే నిశ్శబ్దం అనుబవించే వాళ్ళకే గాని అన్యులకు తెలీదు బలవంతాన గొంతు పెగల్చుకొని అన్నాడు అతను ఈ అగ్నిశిఖ లాటి నిజాన్ని విని నేను మగాణ్ణి కనుక ఎలాగో తట్టుకోగలను డాక్టర్! నా బార్య, నా తల్లి ఇది వింటే ఏమై పోతారో అని నా మనసు తల్లడిల్లి పోతోందండీ ఈ మాట వాళ్ళిద్దరికి చెప్పకండి డాక్టర్ ఇదే మిమ్మల్ని నేను కోరేది అన్నాడు ఎటో చూస్తూ అతను ఇది వరలో అయితే వాళ్ళని ఆశ పిశాచంలా తరిమింది ఇప్పుడు మనసంతా కాటుక లాటి చీకటి వ్యాపించింది! అయినా చలించకుండా మేరు నగ ంలా నిలబడిన అతని చెంతకు వాళ్ళిద్దరు వచ్చి చేరారు ఎవరి నోటంటా ఏ విదమైన మాటా రావటం లేదు వాళ్ళు ముగ్గురు సామాన్యులు కాదు మాన్యులు అనుకుంది డాక్టరమ్మ వాళ్ళ ముగ్గుర్ని చూస్తే ముచ్చటేసింది డాక్టరమ్మకు ఒకరిని మించిన మంచి మనసు ఒకరిది ఆ నిశ్శబ్దాన్ని బద్దలు కొడుతూ వాళ్ళ ముగ్గురి కేసి చూసింది డాక్టరమ్మ

మంచి గందంలాటి మీ మనసు చూస్తుంటే నాకొకటడగాలని వుంది నాకో హెల్ప్ చేస్తారా?

చెప్పండి డాక్టర్' అన్నాడు అతను ఈ లోకంలో కొచ్చి

మేమా! మీకా హెల్ప్! అంది తల్లి జీవం లేనట్టు నవ్వి

తప్పక చేస్తామండి అంది ఆశల అంచుల నిల్చిన ఆ సుందరి

అనలు ఇలాటి వాళ్ళు ఉంటారా అనుకుంది డాక్టర్

నా చెల్లెలు 3 నెల్ల పాపని నా దగ్గర ఒదిలి స్టేట్స్‌కి వెళ్ళి పోయింది ఒక్క ఏడాది పాటు దాన్ని మీ బిడ్డలా పెంచగలరా? సిస్టర్ పాపనిలా తీసుకురా' అంది గులాబి రంగు ఫ్రాక్ లేసుకుని తెల్ల గులాబిలా నిద్రిస్తున్న పాపని పొత్తిళ్ళలో తీసుకు వచ్చింది నర్సు ఆశ ఆమె చేత దోసిలి పట్టించింది ఉత్తుంగ తరంగంలా ఉప్పెనలా ఉద్భృతంగా ఉరికొచ్చే ఆనందోత్సాహాలతో రెండు చేతులూ జాపి పాప నందుకుంది కోడలు వీళ్ళు పాపని మళ్ళీ ఇమ్మని అడక్కపోతే బాగుండుననుకుంది

పాప నర్సు చేతిలో వెల్లకిలా పడుకుని వుంది వెన్నెల కుప్ప పోసినట్టు

పాపని చూస్తే అతనికి కూడా ముద్దొచ్చి ఈ పాప సొంతమై పోకూడదా అనుకుని పాప పేరేంటి మేడమ్' అన్నాడు

ఇంకా పేరేం లేదు మీ ఇష్టం అంది

కంపల్సరీ ఏం లేదు సుమండీ మీ కిష్టం లేకపోతే

దేవత వరమిస్తుంటే వద్దనే అవివేకి ఉంటాడా డాక్టర్? వెల్లి విరిసిన ఆనందంతో అన్నాడు అతను

థేంక్సండి! నా ప్రోబ్లం సాల్వ్ చేశారు అంది డాక్టర్


థేంక్స్ మేమే చెప్పాలండి నిజానికి అంది కోడలు

నేనప్పుడప్పుడు వచ్చి చూస్తూంటాలెండి అంది డాక్టర్

అగ్నిగుండంలో చందనంలా అనిపిస్తోంది వాళ్ళకి పాపని చూస్తుంటే

స్వచ్ఛ జలపూర్ణ కలశం లాటి ఆ కుటుంబం వెనక్కి తిరిగి కృతజ్ఞతలు చెపుతూ వెళ్ళిపోతూంటే ఒక మంచి పని చేసిన తృప్తితో మనసంతా నిండిపోయి అటే చూస్తూ అలాగే నిలబడి పోయింది డాక్టర్ అంతేగాని నిన్ననే ఆ పాపని అనాథాశ్రమం నుంచి తెచ్చినట్టు వాళ్ళకు చెప్పలేదు డాక్టరమ్మ □

# ఇ·వేమన·పద్యాలు




సూక్ష్మరూప మెఱిగి సుఖమును బొందక
శాస్త్ర మెఱిగి చెడిన చందముగను
చావు పుట్టుకగని చదువేల చదువరో
విశ్వదాభిరామ వినురవేమ